# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 57 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 18, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## అమెరికాలో క్వాడ్ సమ్మిట్

### 21 నుంచి యూఎస్‌లో పర్యటించనున్న మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఖరారయ్యింది. ఈనెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు మోదీ అమెరికాలో పర్యటించనున్నారు. జో బైడెన్ ఆధ్వర్యంలో డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరగబోయే క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొననున్నారు. ఈ సమ్మిట్‌కు ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ పీఎం ఫుమియో కిషిడా సమావేశమవుతారు. ఈ సమ్మిట్ ఈసారి భారత్ లో జరగాల్సి ఉంది. అయితే అమెరికా విజ్ఞప్తి మేరకు 2025లో క్వాడ్ సమ్మిట్ భారత్ లో నిర్వహించనుంది. సెప్టెంబర్ 22న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు. ఈ ఈవెంట్‌కు 24 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ 23న న్యూయార్క్లో జరిగే యూఎన్ సమ్మిట్ ఫర్ ధి ఫ్యూచర్‌లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు.



# బై.. బై.. గణేశా..

## కన్నుల పండువగా గణేశ్ నిమజ్జనం

### గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి

### భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం

### భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం

### పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** కోలాటాలు..భజనలు..తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు... గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణేశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణేశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ మిగతా.. 2లో



## సకాలంలో నిమజ్జనం

### పక్కా ప్రణాళికతో పోలీసుల ఏర్పాట్లు

### త్వరగా పూర్తయిన నిమజ్జనాలు : సీపీ సీవీ ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్‌లో ఉన్న విగ్రహాలు త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నా మన్నారు. గత ఏడాది లాగా ఆలస్యం మిగతా.. 2లో



## చరిత్ర సృష్టించిన సిఎం రేవంత్

- వినాయక నిమజ్జనోత్సవాల ప్రత్యక్ష పరిశీలన
- ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న తొలి సిఎంగా సిఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం నేరుగా ఆయన నెక్లెస్ రోడ్డుకు చేరారు. ట్యాంక్ బండ్ పై నిమజ్జనం క్రేన్స్ వద్ద పరిస్థితులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ కార్మికురాలిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. మిగతా.. 2లో



## గణేశ్ నిమజ్జన ఉత్సవాల్లో దత్తాత్రేయ

- విచ్ఛిన్న శక్తులకు బుద్ధి చెప్పాలని పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** భాగ్యనగరంలో గణేశ్ శోభాయాత్ర ఘనంగా జరుగుతోంది. నిమజ్జన శోభాయాత్రను చూడటానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ట్రాఫిక్ జాం నెలకొంది. మంగళవారం నిమజ్జనం జరుగుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. హుస్సేన్ సాగర్ వరకు ఈ శోభాయాత్ర సాగనుంది. ఈ యాత్రలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బండారు దత్తాత్రేయ మాట్లాడారు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలనే శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని మిగతా.. 2లో



## బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

### అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం

### పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను శంకర్ రెడ్డి

### లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణేశ్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి మిగతా.. 2లో



## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాజీనామా

### ఆపద్ధర్మ సిఎంగా ఆతిషీ కొనసాగాలని సూచన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆయన.. తన రాజీనామా లేఖను సమర్పించారు. ఆయన వెంట ఆప్ శాసనా సభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిషీ, ఇతర మంత్రులు, ఆప్ నేతలు ఉన్నారు. ఆప్ ఎల్పీగా ఆతిషీని ఎన్నుకున్నట్లు కేజ్రీవాల్ ఎల్జీకి తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించాక.. త్వరలోనే ఢిల్లీ నూతన సీఎంగా ఆతిషీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. అప్పటి వరకు ఆపద్ధర్మ సిఎంగా ఉండాలని కోరారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో అరెస్టైన కేజ్రీవాల్‌కు ఇటీవలే సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. తీహార్ జైలు నుంచి విడుదలైన ఆయన.. తన పదవికి రాజీనామా చేస్తానని ఆదివారం సంచలన ప్రకటన చేశారు.

## భూమిలేని నిరుపేదల ఖాతాల్లో 12 వేలు వేస్తాం

- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను అందచేస్తాం
- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** ఈ ఏడాది నుంచి భూమిలేని నిరుపేదల బ్యాంకు ఖాతాల్లో ఏడాది 12 వేలు వేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో మంజూరు పత్రాలను డిప్యూటీ సీఎం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజాప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే. అవుతుందన్నారు. మిగతా.. 2లో






## పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం

- నియంత పాలనలో మగ్గిన తెలంగాణ
- మాది ఫాంహౌజ్ పాలన కాదు
- ప్రజా పాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** గడిచిన పదేళ్ల నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతా యుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా మిగతా.. 2లో



## నిమజ్జనంపై విహంగ వీక్షణం

- త్వరగా ముగించేలా చర్యలు: మంత్రి పొన్నం

**హైదరాబాద్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ మేయర్ విజయ లక్ష్మి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తదితరులతో కలిసి విహంగ వీక్షణం ద్వారా నిమజ్జనాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో నిమజ్జనం ప్రశాంతంగా మిగతా.. 2లో

## భూమిలేని నిరుపేదల
# ఖాతాల్లో 12 వేలు వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17 దినోత్సవం విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న పార్టీల నాయకులు ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని స్వాగతించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ లబ్దిదారులకు ఆరు లక్షల రూపాయలు ఇతర లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అందిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, పంటల బీమా, రైతు బీమా, సబ్సిడీ విద్యుత్తు అందించడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపు సెట్లు తీసుకొస్తున్నామని వివరించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. సోలార్ విద్యుత్తు వ్యవసాయం పంపు సెట్ల వినియోగానికి పోగా మిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ఎలాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తుందని చెప్పారు.

# నిమజ్జనంపై విహంగ వీక్షణం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోంది. అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తున్నాయి. బుధవారం ఉదయంలోపు నిమజ్జనాలు పూర్తవుతాయని ఆశిస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. గతంలో లాగా కాకుండా త్వరగా నిమజ్జనాలు పూర్తి చేసేందుకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భాగ్యనగరంలో గణెశిష్ శోభాయాత్ర ఘనంగా జరుగుతోంది. నిమజ్జనానికి తరలి వెళ్లే వినాయక వాహనాల శోభాయాత్రను చూడటానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ట్రాఫిక్ జాం నెలకొంది. హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం జరుగుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. హుస్సేన్ సాగర్ వరకు గణనాథుల శోభాయాత్ర సాగనుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. దీంతో నిమజ్జనానికి ఆలస్యం అవుతోంది.

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రమే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణెశిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణెశిశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# గణెశ్ నిమజ్జన ఉత్సవాల్లో దత్తాత్రేయ

(మొదటి పేజీ తరువాయి)

బండారు దత్తాత్రేయ హెచ్చరించారు. ఈరోజు అనంత చతుర్దశి.. మరోవైపు తెలంగాణ విమోచన దినోత్సవం. 1948 అనంత చతుర్దశి రోజు హైదరాబాద్‌కు విమోచనం లభించింది. నిజం కబంధహస్తాల నుంచి విమోచనం జరిగింది. తెలంగాణ విమోచనం జరిగిన రోజు కూడా ఇదే ఆనందం ప్రజల్లో ఉంది. ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం. మోదీ భారత దేశాన్ని మరింత ముందుకు నడిపే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలి. విశ్వకర్మ జయంతి ఇదే రోజు. చాలా మంచి రోజు. సమాజంలో అందరినీ సమైక్యంగా కలుపుకునేవే గణెశిష్ ఉత్సవాలు. కులం, మతం, భాషా. ప్రాంతం అనే తేడా చూడకుండా మనమంతా ఒక్కటే అనే భావన ఉంటుందని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. గణెశిష్ ఉత్సవాల్లో పాల్గొన్నా వేలాదిమందిని చూస్తుంటే ఆనందంగా ఉంది. మహిళలు, పిల్లలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారు. భాగ్య నగరంలో గణెశిష్ నిమజ్జనం కార్యక్రమం చాలా వైభవంగా జరుగుతోంది. మన సంస్కృతి సంప్రదాయాల్లో మహిళలను గౌరవిస్తాం. రాష్ట్ర ప్రభుత్వ భాగ్యనగర్ గణెశిష్ ఉత్సవ సమితి గణెశిష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. నేను హర్యానా గవర్నర్‌నే కాదు.. అంతకు ముందు భాగ్యనగర్ గణెశిష్ ఉత్సవ సమితి కార్యకర్తను. 1981 నుంచి నేను ఈ భాగ్యనగర్ గణెశిష్ ఉత్సవ సమితి కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని బండారు దత్తాత్రేయ వెల్లడించారు.

# చరిత్ర సృష్టించిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్ ,ఇతర సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుకు సూచించారు. నిమజ్జనం పక్రియ ముగిసే వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎప్పటికపుడు పరిస్థితులను అంచనా వేస్తూ అలెర్ట్‌గా ఉండాలని పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఈ సందర్భంగా కైరతాబాద్ గణెశిశ్ నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. సిఎం వెంట మేయర్ విజయలక్ష్మి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్ డిజిపి , కమిషనర్, జిహెచ్ఎంసి కమిషన్ ఆమ్రపాలి తదితరులు ఉన్నారు. మరోవైపు



భాగ్యనగరంలో గణెశిష్ నిమజ్జనం అశేష భక్తజనం మధ్య కోలాహలంగా సాగింది. మంగళవారం మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణపతి వేలాది మంది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వేలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చాయి. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. విపరీతమైన రద్దీతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లను సిబ్బంది మూసేశారు. పది నిమిషాలకోసారి గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు, ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌తో పాటు బస్టాప్స్ సైతం కిక్కిరిసిపోయాయి. 70 అడుగుల ఖైరతాబాద్ గణెశిశుని భారీ విగ్రహ నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి ఫ్లైవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. దాదాపు 25 వేల మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు.

# పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం..

(మొదటి పేజీ తరువాయి)

ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని



మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్న డేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

# బై.. బై.. గణేశా..

(మొదటి పేజీ తరువాయి)



నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహాగణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఖైరతాబాద్ గణెశిషుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా జరిగింది. గత సంవత్సరం నుంచి ఖైరతాబాద్ నిమజ్జన కార్యక్రమం ముందుగానే జరుపుతున్నారు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణెశిషుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. శిల్పి చిన్నస్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణెశిషుడిని అలంకరించారు. 11రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హోర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి. గణెశిష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గా÷–దంగ÷న్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అటు నుంచి నేరుగా ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. మహాగణపతి నిమజ్జనం జరిగే క్రేన్ నంబర్ 4 వద్ద పరిశీలన జరిపారు. అక్కడి నుంచే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన కార్యక్రమాలను వీక్షించారు. ఇక ఉదయం నుంచే పలు ప్రాంతాల నుండి గణెశిశ్ విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నాయి. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గౌరీపుత్రుని తనయుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. సూపర్ క్రేన్ ద్వారా 70 అడుగుల మహాశక్తి గణపతిని నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. గణెశిష్ నిమజ్జనం సందర్భంగా భాగ్యనగరం సందడిగా మారింది. ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలి రావడంతో ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు కిక్కిరిసిపోయాయి. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. బుధవారం సాయంత్రానికి అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 25 వేల మంది పోలీసులు బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు. సీసీ కెమెరాలతో నిఘా తీవ్రం చేశారు. ఆకతాయిల చర్యలు అరికట్టేలా షీ టీమ్స్ బృందాలు సైతం రంగంలోకి దిగాయి. గణెశిష్ నిమజ్జనం సందర్భంగా మంగళ, బుధవారాల్లో నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు అమలు అవుతున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున గణెశిష్ విగ్రహాలు హుస్సేన్ సాగర్ వైపు రానుండడంతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నామని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మరోవైపు, గణెశిష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి వరకూ ఎంఎంటీఎస్ రైళ్ల అదనపు సర్వీసులను ద.మ రైల్వే నడపనుండగా.. ఆర్టీసీ సైతం ప్రత్యేక బస్సులు నడపనుంది. అర్ధరాత్రి 2 గంటల వరకూ మెట్రో సర్వీసులు నడుస్తాయని అధికారులు వెల్లడించారు.

# సకాలంలో నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండప నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం జరిగేలా చూస్తున్నామన్నారు. బాలాపూర్ వినాయకుడు కూడా త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామని చెప్పారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

షిఫ్ట్ వారిగా 25 వేల మంది పోలీసులు బందోబస్తూ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా షిఫ్టులు ప్రకారం డ్యూటీ చేస్తున్నారన్నారు. లక్ష విగ్రహాలు సిటీలో ఉండొచ్చని.. 20 నుంచి 30 వేలు విగ్రహాలు పెండింగ్ ఉన్నాయన్నారు. రేపు ఉదయంలోగా నిమజ్జనం మొత్తం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఏడాది లాగా కాకుండా ఈ ఏడాది త్వరగానే నిమజ్జనం అయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం కోసం వచ్చే ప్రజలు పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్‌లలో రావాలని కోరుతున్నామన్నారు. మీడియాలో వచ్చే లైవ్ టెలికాస్ట్ చూడాలని ప్రజలను కోరుకుంటున్నామని సీపీ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ ఏడాది వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. వివిధ మత పెద్దలతో రెండు సార్లు కో ఆర్డినేషన్ మీటింగ్ లెవల్ జరిగిందన్నారు. సీపీ, డీసీపీ లెవల్‌లో కూడా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గణెశిష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారు. బాలాపూర్ గణెశిశుడు ఇప్పటికే హైదరాబాద్ లిమిట్స్‌లో ఊరేగింపు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భైంసాతో పాటు మరికొన్ని ప్రదేశాల్లో నిమజ్జనం పూర్తి అయిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేశామన్నారు. ఈరోజు రాత్రిలోగా నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్న ఇన్సిడెంట్ కూడా జరగకుండా టైం టు టైం అప్రమత్తంగా ఉంటూ ముందుకు వెళ్తామన్నారు. డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ టీవీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కూడా పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. మూడు కమిషనరేట్ పరిధిలో లక్ష విగ్రహాలు నిమజ్జనం జరుగుతున్నాయన్నారు. బుధవారం వర్కింగ్ డే కాబట్టి ఈరోజు రాత్రిలోపే నిమజ్జనం అయ్యేలా చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ వెల్లడించారు. షిఫ్ట్ వారీగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా షిఫ్టల వారీగా డ్యూటీ చేస్తున్నారు. నగరంలో దాదాపు లక్ష విగ్రహాలు ఉండొచ్చు. వాటిలో 20వేల నుంచి 30వేల విగ్రహాలు పెండింగ్ ఉన్నాయి. రేపు ఉదయం లోగా నిమజ్జనం మొత్తం అయ్యేలా చర్యలు తీసు కుంటున్నాం. నిమజ్జనం కోసం వచ్చే భక్తులు ప్రజా రవాణాను వినియోగించుకోవాలని సీవీ ఆనంద్ తెలిపారు.

# కాంగ్రెస్ అప్పలను బిఆర్ఎస్ ఖాతాలో వేశారు

### కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

### మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**మెదక్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పును తెలివిగా బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో వేశారని రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందంటూ సీఎం రేవంత్, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా తెలంగాణ అప్పులు–వాస్తవాలను మరోసారి ప్రభుత్వం తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 23న విడుదల చేసిన శ్వేతపత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారని.. రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని, శ్వేత పత్రలో క్లియర్‌గా మెన్షన్ చేశారన్నారు. మీరు ఇచ్చిన శ్వేతపత్రంలోనే గవర్నమెంట్ హామీలేనివి, గవర్నమెంట్ కట్టనివి రూ.59,414 కోట్లు అని చెప్పారని గుర్తు చేశారు. గవర్నమెంట్ హామీ ఉండి, గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేనివి రూ.95,462కోట్లు అని చెప్పారని.. అంటే ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు 1,54,876కోట్లు అని గుర్తు చేశారు. సీఎం చెప్పిన రూ.6,71,757 కోట్ల అప్పుల నుంచి గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేని రూ.1,54,876 కోట్లను తీసేస్తే మిగిలిన అప్పు రూ.5,16,881 కోట్లు మాత్రమేనన్నారు. ప్రభుత్వం శ్వేతపత్రంలో రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.72,658 కోట్ల అప్పు తెలంగాణకు గత ప్రభుత్వాల నుంచి సంక్రమించింది అని చెప్పారని.. రూ.5,16,881 కోట్ల ప్రభుత్వం కట్టాల్సిన అప్పు నుంచి వారసత్వంగా వచ్చిన రూ.72,658 కోట్ల అప్పును తీసివేస్తే రూ.4,44,223 కోట్ల అప్పు ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్స్)ల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు రూ.11,609కోట్లు అని తెలిపారు. ఈ మొత్తాన్ని కూడా రూ.4,44,223 కోట్ల నుంచి తీసివేస్తే.. రూ.4,32,614 కోట్లు మిగులుతుందన్నారు. శ్వేత పత్రంలో ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మార్చి 31, 2024 వరకు ఉన్న బ్జడెట్ ఎస్టిమేట్స్‌ను తీసుకున్నారని.. శ్వేతపత్రం డిసెంబర్‌లోనే విడుదల చేశారనేది మనందరికీ తెలిసిందేనన్నారు.

ఈ శ్వేతపత్రంలో తెలివిగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రూ.6,115 కోట్ల అప్పును బీఆర్ఎస్ ప్రభుత్వంలో జమ చేశారని.. కాంగ్రెస్ తీసుకున్న రూ.6,115 కోట్లను.. రూ.4,32,614 నుంచి తీసివేస్తే రూ.4,26,499 కోట్ల అప్పు మిగులుతుందన్నారు. అంటే తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనన్నారు. కానీ, పదే పదే రూ.6,71,757 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రూ.4.26 లక్షల కోట్లలో ఉదయం స్కీం రూ.9వేల కోట్లు, 2019–20 15వ ్గనాన్స్ కమిషన్ గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు రూపంగా రూ.2,459కోట్ల అప్పు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. దీంతో పాటు కొవిడ్ సందర్భంలో గ్రాంట్ల రూపంలో రాష్ట్రాలను ఆదుకోకుండా, అప్పులు తీసుకునే స్థితికి కేంద్రం నెట్టిందని.. అందువల్ల రూ.17,558 కోట్ల అప్పు చేయాల్సిన అనివార్య పరిస్థితి తెలంగాణకు వచ్చిందని తెలిపారు. అదే విధంగా కోవిడ్ కారణంగా 2021–22 సంవత్సరంలో జీఎస్డీపీలో ఒకశాతం అధికంగా అప్పు చేయాల్సి వచ్చిందని చెప్పారు. ఆ మొత్తం రూ.10,784 కోట్లు అని.. తెలంగాణ రాష్ట్రం అనివార్యంగా రూ.41,159 కోట్ల అప్పు తీసుకోవాల్సిన పరిస్థితికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, కొవిడ్‌తో నెట్టబడిందన్నారు. ఇది ఏ ప్రభుత్వమున్నా అనివార్యంగా చేయాల్సిన అప్పు అని హరీశ్‌రావు వివరించారు.





# మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవం వేడుకలు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం):**
మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు స్వాగతం పలికారు. కలెక్టర్ గౌతమ్ పొత్రు అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, డీసీపీ కోటిరెడ్డి, మాజీ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, మేకల మైఖేల్, దేవసహాయం రవి, లక్ష్మినారాయణ, మహిళా నాయకురాలు రేష్మ, శ్రీధర్ చారి, శ్రీకాంత్ గుప్త, మల్లేష్ యాదవ్, గిరి నాయుడు, మోయిజ్, తదితరులు పాల్గొన్నారు.



అనంతపూర్‌లో జరిగిన జమ్మలమ్మ పూజల్లో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత

# మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా ఉత్సవాలు జరుపుకోవాలి

### మాజీ జెడ్ పి చైర్ పర్సన్ సరిత తిరుపతియ్య

### గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**గద్వాల, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం):**
మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా పండగలను జరుపుకోవాలని గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతియ్య ఆకాంక్షించారు. మంగళవారం గద్వాల మండలం అనంతపురం గ్రామంలో స్థానిక ప్రజలు జమ్ములమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా 41 రోజు పూజా కార్యక్రమంలో సరితా తిరుపతయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ... గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. గ్రామ ప్రజలు సమిష్టిగా సాగుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జలమండలి కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం బుద్వేల్



బుద్వేల్ జలమండలి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేస్తున్న జిఎం సాయిలక్ష్మి

జలమండలి కార్యాలయంలో జిఎం సాయి లక్ష్మి, డీజీఎం కాజా జోహార్ అలీ, మేనేజర్లు శ్రావ్య రెడ్డి, సాజిద్ అలీలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వర్కు ఇన్స్పెక్టర్ జావీద్, అక్తర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో తొలి కంటెయినర్ స్కూల్

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** జిల్లాలో తొలి కంటైనర్ స్కూల్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు . కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామంలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన కంటైనర్ స్కూల్ ను సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్





దివాకర్ పాల్గొన్నారు. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్థకు చేరుకుంది. అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాలను సీతక్క ఏర్పాటు చేశారు.

ఈ కంటెయినర్ స్కూల్ 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్య వంతంగా కూర్చునే విధంగా కంటేయినర్ స్కూల్ ను ఏర్పాటు చేశారు.

# భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకపోవాలని కలలు కన్న గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ...

### దేశ ఐక్యత కోసం ప్రాణాల సైతం లెక్కచేయని నాయకుడు రాజీవ్ గాంధీ...

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్...

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం):**
మన దేశాన్ని 21వ శతాబ్ధంలోకి తీసుకుపోవాలని కలలు కన్న నాయకుడు, దేశ ఐక్యత కోసం ప్రాణాలు వదిలిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీఅని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ గొల్ల జాన్ మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలని వదిలేసాడని, రాజకీయాలకు దూరంగా ఉన్న సోనియాగాంధీని పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరితే రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ తుడుచుకుపెట్టుకుపోతుందని తెలిసినా.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన గొప్ప త్యాగ మూర్తి సోనియాగాంధీ అని తెలిపారు. తెలంగాణ నినాదాన్ని రాజకీయాల కోసం వాడుకున్న కొందరు నాయకులు ఇవ్వాల రాజీవ్ విగ్రహా ఏర్పాటుపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. 17 స్థానాల్లో 9 చోట్ల డిపాజిట్లు కోల్పోయిన ఆ పార్టీ



నాయకులు సిగ్గు విడిచి మాట్లాడుతున్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లాంటి త్యాగాల కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్హత పదేండ్లు తెలంగాణ ను దోచుకున్న దోపిడి కుటుంబానికి లేదని విమర్శించారు.

18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, యువత ఓటుతో దేశ భవిత మారుతుందని నిస్వార్థంగా ఆలోచించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులు వచ్చేలా చేసిన నాయకుడు విగ్రహాన్ని తొలగిస్తా అంటున్న కేటీఆర్ తన మానసిక పరిస్థితి గురించి డాక్టర్లకు చూపించుకోవాలని హితవు పలికారు.

రాజీవ్ గాంధీ లాంటి విజనరీ లీడర్, త్యాగాల నాయకుడి గురించి ఇలాంటి అల్పులు మాట్లాడుతుంటే బాధ కలుగుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన కేటీఆర్ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలంతా ఇష్టపడే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుకు పూనుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చూపిన మార్గంలో ముందుకు పోతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులం, ఎమ్మెల్యేలం, ఎమ్మెల్సీలం అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తాంమని అన్నారు.

# నిమర్జనానికి గంగమ్మ ఒడికి చేరిన శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న చిన్న హనుమాన్ దేవాలయ మహిమగల గణనాథుడు

### చిలుకూరు ప్రసన్న చిన్న హనుమాన్ దేవాలయ లడ్డు 43000 వేలుకు కైవసం చేసుకున్న సీనియర్ పాత్రికేయులు బీజాపురం గోపాలరావు కుమారుడు శ్యామ్ ప్రసాద్ రావు

**మొయినాబాద్ సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం):**
మండల పరిధిలోని చిలుకూరు చిన్న హనుమాన్ దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉండ్రాళ్ల గణపయ్య లడ్డు వేలం పాటలో ,సీనియర్ పాత్రికేయులు బీజాపురం గోపాలరావు కుమారుడు శ్యామ్ ప్రసాద్ రావు, గత మూడు సంవత్సరాల క్రితం లడ్డు తీసుకోవడంతోపై చదువులకు యూకేలో ఉన్న ఇక్కడి గణనాథుడి లడ్డూని వేలంపాటలో 43000 వేలకు కైవసం చేసుకోవడం జరిగింది అనంతరం రాత్రి ఊరేగింపు, డప్పులు డీజే లతో వాయిస్తూ, గణేష్ మహారాజ్‌కి జై అంటూ నిమజ్జనానికి వినాయకుడి వద్ద పండితులు రుక్మారావు, శివాలయ ప్రధాన అర్చులు బిజాపురం భాను ప్రకాష్ శర్మ,,ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజలు అందుకున్న గణనాథుడి లడ్డును కైవసం చేసుకున్న బీజాపురం శ్యామ్ప్రసాద్రావు,43000 వేలకు, దక్కించుకోవడం జరిగింది గత సంవత్సరం 47500 కుమ్మరి సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి శివ కుమార్ కైవసం చేసుకోవడం జరిగింది ఆయనకు చిరు సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వినాయక చవితి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా చిలుకూరు ప్రసన్న హనుమాన్ దేవాలయం వద్ద ప్రతిష్టించిన గణనాథుడికి ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి సోమవారం నిమజ్జనంలో వేలం పాటలో లడ్డును దక్కించుకున్న వారికి శాలువలతో సన్మా నించి, లడ్డు అందించడం జరిగింది.



అనంతరం పిల్లలు,పెద్దలు, యువకులు, వివిధ, ఆటపాటలతో, నృత్యాలు చేస్తూ చిలుకూరులో గల్లిగల్లిలో ఊరేగింపు నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముకుంద రావు, బిజెపి సీనియర్ నాయకుడు గరుగురాజు ముదిరాజ్, సీనియర్ పాత్రికేయులు గోపాల్ రావు, బిజెపి నాయకుడు కృష్ణ చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం విలేజ్ అధ్యక్షులు వడ్ల మల్లేష్ చారి, బీజాపురం సతీష్ కుమార్, మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, దాస్ గౌడ్, వడ్ల నరేష్ చారి, సాయి గౌడ్, విగ్రహ దాత, బీజాపురం,బల్వంత్ రావు , బీజాపురం, సాయిప్రసాద్, బీజాపురం,హరిప్రసాద్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# విరాట్ విశ్వకర్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి...

### ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు : తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం):**
విరాట్ విశ్వకర్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళవారం విరాట్ విశ్వ కర్మ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శాంతినగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజలకు శ్రీ విరాట్ విశ్వ కర్మ జయంతి శుభాకంక్షలు తెలియ జేశారు. స్వామి వారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలం దరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

విశ్వకర్మ భగవా న్‌లు ప్రపంచ నిర్మాణానికి ఎంతో కృషి చేశాడన్నారు.గ్రామంలో ఉన్న సంఘం అధ్యక్షులు మాట్లా డుతూ.. విశ్వకర్మలకు అన్ని రంగాల్లో అబివృద్ది చెందేలా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ వ్యవస్థాపకులు పులిగిల్ల శ్రీనివాసచారి, ఆలయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మ శ్రీ కశోజు మాధవ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు సిహెచ్ జగన్ మోహన్ చారి,ప్రధాన కార్యదర్శి వైనోజు మహేష్ చారి,కార్య నిర్వాహక అధ్యక్షులు సిహెచ్.దిలీప్ చారి, కోశాధికారి వడ్ల ఆంజనేయులు,డివిజన్ మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకీల్,పాండు యాదవ్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్

### ఇంటర్నెట్‌తో పాటు కేబుల కనెక్షన్

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

**కరీంనగర్,సెప్టెంబర్17(నమస్తే ఉదయం):** కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను పైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ పైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు.









# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి & ప్రభుత్వ సలహాదారు ఎ. పి. జితేందర్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం):** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి & ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %ఌ% క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం 48 గంటల్లోనే అమలు చేయడం ద్వారా చరిత్ర సృష్టించిందని అన్నారు. మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఇప్పటి వరకు 87 కోట్ల 12 లక్షల మహిళలు ఉచిత ప్రయాణాలు చేసారని, దీనివల్ల 2,958 కోట్ల రూపాయలు ఆదా అయినట్లు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 1.10 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుని, 35 కోట్ల 55 లక్షల రూపాయలు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఆసుపత్రుల వైద్య సౌకర్యాలపై దృష్టిపెట్టిన ప్రభుత్వం, ప్రజా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని, ఇందులో కొత్తగా 163 చికిత్సలను చేర్చినట్లు పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 4,480 మంది పేదలు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలు పొందినట్లు తెలిపారు.

మహిళల సౌలభ్యాన్ని క్రమంగా పెంపొందించేందుకు "మహాలక్ష్మీ పథకం" కింద వంట గ్యాస్‌ను 500 రూపాయలకు అందిస్తున్నామని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 42 లక్షల 90 వేల మంది లబ్ధి పొందుతున్నారని, జోగుళాంబ గద్వాల జిల్లాలో 90,048 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు.

విద్యుత్ ఖర్చును తగ్గించేందుకు ప్రభుత్వం "గృహ జ్యోతి పథకం" కింద 200 యూనిట్లకు మించకుండా వాడే విద్యుత్‌కి ఉచితంగా అందిస్తోందని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల 62 వేల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని వివరించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 2.92 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా 7.76 కోట్ల రూపాయల సబ్సిడీ అందించినట్లు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు సొంత ఇల్లు కల నెరవేర్చడంలో ప్రభుత్వం ముందంజ వేసిందని, రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు కూడా ప్రభుత్వం విశేష సహాయాన్ని అందిస్తోందని అన్నారు. రుణమాఫీ కింద 2 లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేసి, 22.22 లక్షల మంది రైతులకు 17,869 కోట్ల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 45,202 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద 392కోట్ల 79లక్షల రూపాయలు జమచేశామన్నారు. రైతులకు పంటల బీమా పథకం అందించేందుకు ప్రభుత్వం "ఫసల్ బీమా యోజన"లో చేరాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం "తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ మరియు

విద్యావ్యవస్థలోమార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం "తెలంగాణ విద్యా కమిషన్"ను ఏర్పాటు చేసిందని అన్నారు. అంగన్వాడిలకు ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం లాంటి పథకాలపై పనిచేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం చేపడుతున్న ఈ అన్ని కార్యక్రమాలు తెలంగాణ ప్రజల కోసం విస్తృత ప్రయోజనాలను అందిస్తున్నాయని, ప్రజలు దీనివల్ల లబ్ధి పొందడం వలన రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేశారు.

అంతకు ముందు స్థానిక రాజీవ్ మార్గ్ నందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావు, ఆర్.డి.ఓ. రామ్ చందర్,ఏ. ఓ. వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









## రూ.11 లక్షల 16వేలు పలికిన అత్తాపూర్ పోచమ్మ ఆలయం మండప విఘ్నేశ్వరుడి లడ్డు

### వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న కాంట్రాక్టర్ ఏనుగు సుభాష్ రెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం):** అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం. లడ్డూని ఏనుగుల సుభాష్ రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.11 లక్షల 16000 రూపాయలకు అనే వ్యక్తి ఏనుగుల సుభాష్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 5000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్. అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం



హోరాహోరీగా సాగింది. అత్తాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ గణేష్ సభ్యులు, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. లడ్డూ ప్రసాదం దక్కించుకునేందుకు చివరి వరకు పోటీ పడ్డారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ చివరకు రూ.11 లక్షల 16000 రూపాయలకు ఏనుగుల సుభాష్ రెడ్డి అత్తాపూర్ లడ్డూ స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.





## కొత్తకోట ఆరో వార్డులో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి

**కొత్తకోట, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం):** కొత్తకోట పట్టణంలో 6వ వార్డ్‌లో నెలకొల్పిన విగ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఈ మండపం వద్ద నెలకొల్పిన విగ్నేశ్వరుడికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్, డాక్టర్ పి జె బాబు, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733